క్లుప్తంగా

ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డికి సన్మానం



నవీన్‌రెడ్డిని సన్మానిస్తున్న శ్రీనివాస్‌యాదవ్

తలకొండపల్లి: మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన నవీన్‌రెడ్డిని బీఆర్‌ఎస్ సీనియర్ నేత శ్రీనివాస్‌యాదవ్ మంగళవారం మామిడిపల్లిలో ఘనంగా సన్మానించారు. మండలాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ముజీబర్ రహ్మాన్, దస్తగిరి, మహేష్, శ్రీరామ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ఆలయంలో పూజలు

దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ఆలయంలో పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు బారుల తీరారు. మంగళవారం అమ్మవారికి ఇష్టమైన రోజు కావడంతో దర్శనానికి ఉదయం నుంచే క్యూలో వేచియున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు బోనం, నైవేద్యం సమర్పించుకున్నారు. సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం, పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

కాంగ్రెస్ నాయకుడు మహేశ్

షాబాద్: మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లీ మహేశ్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని నాగర్‌కుంట గ్రామానికి చెందిన చాకలి యాదయ్య(40) అనారోగ్యంతో ఈ రోజు ఉదయం మృతి చెందాడు. గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలకు అండగా నిలుస్తామని చెప్పారు. ఇప్పటివరకు 25 కుటుంబాలకు ఆర్థికసాయం అందజేసిన మల్లీ మహేశ్‌ను గ్రామస్తులు అభినందించారు. తాను సంపాదించిన దాంట్లో కొంత మృతుల కుటుంబాలకు ఖర్చు చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో అంబేడ్కర్ జాతీయ అవార్డు గ్రహీత మల్లీ వెంకటేశ్, గ్రామస్తులు ఎల్.రమేశ్, ఎల్లేశ్, నందీశ్వర్, శిరాజ్, మల్లేశ్, రఘు, సుదర్‌రాజ్ తదితరులున్నారు.

ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలి

ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్‌రెడ్డి



దేవాలయ సన్నిధిలో ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి దంపతులు

నందిగామ: ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మామిడిపల్లిలోని శ్రీరామచంద్రస్వామి దేవాలయంలో నవీన్‌రెడి, లక్ష్మి దంపతులు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నవీన్‌రెడ్డి మాట్లాడుతూ.. కోరిన కోరికలు నెరవేర్చే సీతారామచంద్రస్వామి స్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందు ఈ దేవాలయంలో ప్రత్యేకంగా మొక్కుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు రాఘవేందర్‌గౌడ్, గణేశ్‌గౌడ్, నర్సింహాగౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మురుగు పారి.. దుర్గంధం దరిచేరి



రోడ్డుపైనే పారుతున్న మురుగు

కొందుర్గు: మండల కేంద్రంలో మురుగునీరు రోడ్డుపైనే పారుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని మండల ప్రజలు పేర్కొంటున్నారు. షాద్‌నగర్–పరిగి ఆర్‌అండ్‌బీ రోడ్డు పక్కనే మ్యాన్‌హోల్ గుంతల్లో చెత్త పేరుకుపోయి మురుగునీరు బయటికి వచ్చి రోడ్డుపై పారుతున్నాయి. దీంతో రోడ్డు దెబ్బతినడంతో పాటు దుర్గంధం వెదజల్లుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమలు, ఈగల బెడదతో రోగాలబారిన పడుతున్నామని, ఇకనైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



ఆమనగల్లు: బాణాసంచా కాలుస్తున్న నాయకులు



తలకొండపల్లి: మల్లు రవిని సన్మానించిన నాయకులు

కాంగ్రెస్ నేతల సంబురాలు

లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో నాగర్ కర్నూల్, భువనగిరి స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంతో ఆ పార్టీ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి నియోజకవర్గాల పరిధిలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు బాణాసంచా కాల్చి స్వీట్లు పంచారు. నాగర్ కర్నూల్ నుంచి మల్లురవి, భువనగిరి నుంచి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. వారిద్దరికి శుభాకాంక్షలు తెలిపారు.

– సాక్షి, నెట్‌వర్క్



కడ్తాల్: బాణాసంచా కాలుస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ నేతల సంబురాలు



తలకొండపల్లి: వెల్జాల్‌లో టపాసులు కాల్చుతూ..



తుర్కయంజాల్: సంబురాల్లో కాంగ్రెస్ శ్రేణులు

భువనగిరి ఎంపీగా ‘చామల’

- రెండో స్థానంలో బూర నర్సయ్యగౌడ్
- క్యామ మల్లేశ్‌కు మూడో స్థానం
- కాంగ్రెస్‌కు 6,29,143, బీజేపీకి 4,06,973, బీఆర్‌ఎస్‌కు 2,56,187 ఓట్లు
- 2,22,170 ఓట్ల మెజార్టీతో చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విజయం

సాక్షి, యాదాద్రి: భువనగిరి లోక్‌సభ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఆపార్టీకి చెందిన చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సమీప బీజేపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్‌పై 2,22,170 భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్ మూడోస్థానం, సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్ 4వ స్థానంలో నిలిచారు. కాగా 2009లో ఏర్పాటు అయిన భువనగిరి పార్లమెంట్‌లో మూడవసారి కాంగ్రెస్ విజయ కేతనం ఎగురవేసింది. ఒకసారి టీఆర్‌ఎస్ గెలుపొందింది. మంగళవారం జరిగిన కౌంటింగ్‌లో లోక్‌సభ సెగ్మెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో కాంగ్రెస్ అభ్యర్థి మెజార్టీ సాధించారు. ఆ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తన సమీప ప్రత్యర్థి బీజేపీకి చెందిన డాక్టర్ బూర నర్సయ్యగౌడ్‌పై 2,22,170 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. పార్లమెంట్ నియోజకవర్గంలో మొత్తం 18,08,585 మంది ఓటర్లకుగాను 13,88,680 మంది తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. చామల కిరణ్‌కుమార్‌రెడ్డి(కాంగ్రెస్)కు 6,29,143 ఓట్లు రాగా, బూర నర్సయ్యగౌడ్(బీజేపీ)కు 4,06,973 వచ్చాయి. అలాగే క్యామ మల్లేశ్(బీఆర్‌ఎస్)కు 2,56,187, ఎండీ జహంగీర్ (సీపీఎం)కు 28,730 ఓట్లు, తాళ్లపల్లి రమేష్‌గౌడ్ అలయెన్స్ ఆఫ్ డెమక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ 8,146 ఓట్లు, నోటాకు 4,646 ఓట్లు వచ్చాయి. రిజిస్టర్ పార్టీలు, స్వతంత్రులకు కూడా ఓట్లు గణనీయంగా పడ్డాయి.

మూడోసారి కాంగ్రెస్ కైవసం

భువనగిరి ఎంపీ స్థానాన్ని మూడోసారి కాంగ్రెస్ కైవసం చేసుకుంది. కోమటిరెడ్డి సోదరులు 2009, 2019లో ఎంపీలుగా విజయం సాధించారు. 2009లో నూతనంగా ఏర్పాటు అయిన భువనగిరి లోక్‌సభ స్థానాన్ని ప్రస్తుత మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తొలిసారిగా కైవసం చేసుకున్నారు. 2014లో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిపై టీఆర్‌ఎస్ నుంచి పోటీ చేసిన డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో రెండోసారి కాంగ్రెస్ విజయం సాధించగా.. 2024లో చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విజయం సాధించడంతో కాంగ్రెస్ పార్టీ తన పట్టు నిలుపుకుంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో లోక్‌సభ పరిధిలోని జనగామ మినహా మిగతా ఆరు అసెంబ్లీ సెగ్మెంట్లలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలుపొందారు.

కొనసాగిన తొలిసారి ఆనవాయితీ..

భువనగిరి ఎంపీగా పోటీ చేసిన చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తొలిసారిగా ఎంపీగా విజయం సాధించారు. 2009 నుంచి పోటీ చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, బూర నర్సయ్యగౌడ్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తొలిసారి ఎంపీగా పార్లమెంట్‌లో అడుగు పెట్టారు. యువజన కాంగ్రెస్ నాయకుడిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన చామల సీఎం రేవంత్‌రెడ్డికి సన్నిహితునిగా భువనగిరిలో పోటీలో నిలిచి విజయం సాధించారు.

యూనిఫామ్ కుట్టడంలో నాణ్యత పాటించాలి

కొందుర్గు: విద్యార్థుల యూనిఫామ్ కుట్టడంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని డీఆర్డీఏ ఏపీడీ సూర్యారావు సూచించారు. బుధవారం ఆయన కొందుర్గు కుట్టు కేంద్రాన్ని సందర్శించి మహిళలతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేస్తోంది పేద విద్యార్థులని, వారు మీ పిల్లలేనని, అందుకోసమే ప్రభుత్వం విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే బాధ్యత మహిళా సంఘాలకు అప్పగించిందన్నారు. పాఠశాల నిర్వహణ, అభివృద్ధి బాధ్యత కూడా మహిళా సంఘాలదేనన్నారు. విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టడంతో మహిళలకు ఉపాధి అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీఎం జయమాలిని, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



యూనిఫామ్‌లను పరిశీలిస్తున్న డీఆర్డీఏ ఏపీడీ సూర్యారావు

ఘనంగా వంశీచంద్‌రెడ్డి జన్మదిన వేడుకలు



ఆమనగల్లు: వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యేలు కసిరెడ్డి, వంశీకృష్ణ

ఆమనగల్లు: ఆమనగల్లు ఆర్టీసీ బస్టాండ్ వద్ద మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ కేక్ కట్ చేసి నాయకులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్, ఎంపీపీ అనిత విజయ్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్, బిక్యానాయక్, ఖాదర్, అలీం, నాజర్, కరీం, రహీం తదితరులు పాల్గొన్నారు.



కడ్తాల్: కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కడ్తాల్ మండలంలో..

కడ్తాల్: మండల కేంద్రంలో మంగళవారం ఏఐసీసీ కార్యదర్శి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి జన్మదిన వేడుకలను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యనాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు హన్మానాయక్, లక్పతినాయక్, సత్యం, లక్ష్మయ్య, రామకృష్ణ, బాల్‌రాజ్, రాంచందర్‌నాయక్, నర్సింహ, రమేశ్, చెన్నయ్య తదితరులు ఉన్నారు.

ప్రారంభమే తరువాయి..

- పూర్తయిన కేజీబీవీ భవన నిర్మాణం
- ఈ విద్యా సంవత్సరంలో ప్రారంభించేందుకు అధికారుల కసరత్తు
- హర్షం వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



ప్రారంభానికి సిద్ధంగా కేజీబీవీ భవనం

కడ్తాల్: మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం అన్ని వసతులతో నిర్మితమై ప్రారంభానికి సిద్ధంగా ఉంది. 2017–18 విద్యా సంవత్సరంలో కడ్తాల్‌లోని ఓ అద్దెభవనంలో ప్రారంభమైన కేజీబీవీ పాఠశాల నేటికీ అద్దె భవనంలోనే కొనసాగుతోంది. ఇక్కడ మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇక్కట్ల మధ్య విద్యనభ్యసిస్తూ వస్తున్నారు. ఎస్‌ఎస్‌సీ పరీక్షల్లో అత్యుత్తమంగా ప్రతీఏటా 100 శాతం ఫలితాలు సాధిస్తున్నా వసతులు మాత్రం కల్పించలేదు. ప్రస్తుతం పాఠశాలలో 200కు పైగా విద్యార్థినులు, 20 మంది వరకు టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది ఉన్నారు. భోజనాలు చేసేందుకు డార్మెంటరీ గది లేకపోవడంతో వరండాలోనే భోజనాలు చేస్తున్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బాత్రూమ్స్ లేవు. విద్యార్థులకు సరైన ఆట స్థలం లేదు. పాఠశాల సమీపంలో మురుగు నిల్వ ఉండటంతో విద్యార్థులు రోగాల బారిన పడుతున్నారు.

రూ.3.35 కోట్లతో..

మండల కేంద్రం నుంచి కానుగుబావితండాకు వెళ్లే రహదారి పక్కన రెండెకరాల విస్తీర్ణంలో విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ.3.35 కోట్లతో మార్చి 12, 2020లో అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో కేజీబీవీ పాఠశాల భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. భవన నిర్మాణానికి సకాలంలో నిధులు మంజూరు కాకపోవడం, కోవిడ్, భవన నిర్మాణ కార్మికుల సమస్యలతో పనులు అనుకున్నంత వేగంగా జరగలేదు. స్థానిక ప్రజాప్రతినిధులు.. జిల్లా అధికారులు, రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంతో గత ఏడెనిమిది మాసాలుగా పనులు వేగంగా జరుగడంతో భవన నిర్మాణ పనులు పూర్తి అయ్యాయి. చిన్న చిన్న మైనర్ పనులు మినహా భవనం పూర్తయ్యాయి. ఈ విద్యా సంవత్సరం జూన్‌లో తరగతులు ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. దీనిపై విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎల్బీనగర్‌లో బీజేపీకి లక్షకు పైగా మెజారిటీ

- లోక్‌సభ ఎన్నికల్లో సత్తాచాటిన కమలం
- ఏ రౌండ్‌లోనూ ఆధిక్యం చూపని కాంగ్రెస్
- 3వ స్థానానికి పరిమితమైన బీఆర్‌ఎస్

2019 ఎన్నికల్లో ఎవరికి ఎన్ని ఓట్లు...

మొత్తం పోలైన ఓట్లు	2,29,944
రేవంత్‌రెడ్డి (కాంగ్రెస్)	97,858
మర్రి రాజశేఖర్‌రెడ్డి (టీఆర్‌ఎస్)	70,454
రాంచందర్‌రావు (బీజేపీ)	53,691
నోటా	3,019
ఇతరులు	4,922
ఎల్బీనగర్‌లో కాంగ్రెస్ మెజారిటీ	27,404

2024 ఎన్నికల్లో ప్రధాన పార్టీలకు వచ్చిన ఓట్లు

మొత్తం పోలైన ఓట్లు	2,79,436
ఈటల రాజేందర్ (బీజేపీ)	1,71,683
సునీతా మహేందర్‌రెడ్డి (కాంగ్రెస్)	68,095
రాగిడి లక్ష్మారెడ్డి (బీఆర్‌ఎస్)	33,839
నోటా..	2,197
ఇతరులు	3,626
ఎల్బీనగర్‌లో బీజేపీకి వచ్చిన మెజారిటీ	1,03,588



సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఓట్లను లెక్కిస్తున్న అధికారులు



కౌంటింగ్ కేంద్రం నుంచి వెళ్లిపోతున్న కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతారెడ్డి

చైతన్యపురి: లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు ఎల్బీనగర్ నియోజకవర్గ ఓటర్లు పట్టం కట్టారు. ఏడు నియోజకవర్గాల్లో ఎల్బీనగర్‌లోనే ఈటలకు లక్షకు పైగా మెజారిటీ రావడం గమనార్హం. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో 21 రౌండ్లలో కౌంటింగ్ జరగగా ప్రతి రౌండ్‌లో బీజేపీ అధికంగా ఓట్లు సాధించింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డి రెండవ స్థానానికే పరిమితం కావాల్సి వచ్చింది. గతంలో మూడవ స్థానంలో ఉన్న బీజేపీ ఈ ఎన్నికల్లో మొదటి స్థానం దక్కించుకుని విజయం సాధించింది. రెండవ స్థానం సాధించిన బీఆర్‌ఎస్‌కు ఈసారి ఎల్బీనగర్‌లో 3వ స్థానం మాత్రమే దక్కింది. గత ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవంత్ రెడ్డి మెజారిటీ ఓట్లు సాధించారు. అప్పటి ఎంపీ రేవంత్ రెడ్డి ప్రస్తుతం ముఖ్యమంత్రి హోదాలో ఉండి మల్కాజిగిరిని ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచారం చేసినప్పటికీ ఎల్బీనగర్ నియోజకవర్గ ఓటర్లు బీజేపీ వైపే మొగ్గు చూపారు. గత ఎన్నికల్లో రేవంత్‌రెడ్డికి వచ్చిన ఓట్లు కూడా ఈసారి కాంగ్రెస్ పార్టీ సాధించ లేకపోయింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఘన విజయం సాధించినప్పటికీ పార్లమెంటు ఎన్నికల్లో మాత్రం బీజేపీ ఎక్కువ ఓట్లు సాధించడం గమనార్హం.

ఎమ్మెల్యేగా ఓడినవారికి ఇక్కడ గెలుపు బాట..

వేరే ప్రాంతంలో ఎమ్మెల్యేగా ఓడిన వ్యక్తులు మల్కాజిగిరి పార్లమెంటు నుంచి పోటీ చేసి ఎంపీగా విజయం సాధించడం ఆనవాయితీగా మారింది. గత ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి కొడంగల్‌లో ఓటమి పాలై మల్కాజిగిరిలో గెలుపొందారు. తాజా ఎన్నికల్లో హుజూరాబాద్, గజ్వేల్‌లలో ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఈటల రాజేందర్ ప్రస్తుతం మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి ఎంపీ గెలుపొందడం గమనార్హం. ఎల్బీనగర్ నియోజకవర్గ ఓటర్లు అప్పుడు రేవంత్‌రెడ్డికి, ఇప్పుడు ఈటల రాజేందర్‌కు మెజారిటీ ఓట్లు వేసి గెలుపు బాట వేశారు.

రౌండ్ల వారీగా ప్రధాన పార్టీలకు వచ్చిన ఓట్ల వివరాలు

రౌండ్	బీజేపీ	కాంగ్రెస్	బీఆర్‌ఎస్	నోటా
1.	8817	2507	1559	91
2.	8970	2379	1498	113
3.	10248	3160	1873	119
4.	10768	3825	2568	124
5.	8069	4700	1627	85
6	7709	3189	1856	111
7.	7602	3298	1761	111
8.	8473	5297	2317	118
9.	8431	3521	1660	139
10.	9010	4126	1994	136
11.	7500	3214	1269	142
12.	7419	3544	1372	120
13.	7696	3132	1384	107
14.	8118	2904	1405	79
15.	6803	3419	1813	80
16.	9396	3087	1633	115
17.	8386	3527	1527	85
18.	8003	3857	1629	81
19.	8131	2232	1174	108
20.	8884	2448	1468	98
21.	3201	773	509	37
మొత్తం	1,71,683	68,095	33,839	2,197